# రూ.1000 కోట్లకు బాంబేడైయింగ్ టర్నోవర్

## సిఇఓ నగేష్ రాజన్న

**హైదరాబాద్, డిసెంబరు 19:** వస్త్రవ్యాపారం బ్రాండింగ్‌లో అగ్రగామిగా నిలిచిన బాంబేడైయింగ్ ఇకపై ఉత్పత్తికి స్వస్తిచెప్పి ఔట్‌సోర్సింగ్‌కు వస్తోంది. అంతే కాకుండా ఉన్న సొంత స్టోర్లను ఆధునీకరించుకోవడంతో పాటు ఫ్రాంచైజీ విధానంలో మరింతగా విస్త రించాలని చూస్తోంది. గత ఏడాది రూ.305 కోట్ల రాబడులు సాధించిన సంస్థకు 2020 నాటికి రిటైల్ టర్నోవర్‌ను రూ.1000 కోట్లకు తీసుకువచ్చే లక్ష్యంతో విస్తరిస్తున్నట్లు కంపెనీ సిఇఓ నగేష్ రాజన్న వెల్లడించారు. ఎక్కువగా యువత అభిరుచులకు అనుగుణంగా కొత్తకొత్త డిజైన్లు తెస్తామన్నారు. కస్టమర్ టచ్‌పాయింట్లకు కొత్త లుక్ ఇవ్వడంతోపాటు ప్యాకింగ్‌నుంచి స్టోర్ల ఒరవడి వరకూ మంచి వృద్ధిని సాధిస్తున్నట్లు వివరిం చారు. అంతేకాకుండా వచ్చేనెలలోనే కొత్తగా బాంబేడైయింగ్ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ను విడుదలచేస్తామని వివరించారు. ప్రతి లైఫ్‌స్టైల్ విభాగంలో కంపెనీ విభిన్న శైలితో ముందుకువస్తుం దని అన్నారు. కంపెనీ రూ.100 కోట్లు బ్రాండ్ పునరుద్ధరణకు కేటాయించిందన్నారు. వచ్చే నాలుగేళ్లలో కస్టమర్లకు ఈమార్పు లను విస్తృత రీతిలో కేటాయిస్తామన్నారు. అంతేకాకుండా కంపె



నీ తనకు రిటైల్ ఔట్‌లెట్లను 2020 నాటికి 10వేల యూనిట్లకు చేరుస్తామని వివరించారు. బాంబై డైయింగ్ సొంత స్టోర్లు ఫ్రాంచైజీలసాయంతో నడుస్తున్న వాటిని కూడా ప్రస్తుతం ఉన్న 200 స్టోర్ల నుంచి 2020 నాటికి 500 స్టోర్లకు పెంచుతామని న్నారు. ప్రస్తుతం ఉన్న కంపెనీ సొంతంగా నిర్వ హించే 30 ఔట్‌లెట్లను ఎక్స్‌పీరియన్స్ సెంటర్లుగా మారుస్తామని నగేష్ రాజన్న వివరించారు. ప్రస్తు తం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మార్కెట్ తమకు ఎంతో కీలకమని తమకు దేశవ్యాప్తంగా వస్తున్న రాబడుల్లో 15-20శాతం ఈ రెండురాష్ట్రాల నుంచే అందుతోందని ఆయన అన్నారు. ప్రస్తుతం తెలం గాణలో ఉన్న 35 ఫ్రాంచైజీ స్టోర్లను 2020 నాటికి 75 స్టోర్లకు పెంచుతామని ఆయన అన్నారు. టెక్నాలజీ కార్యాచరణ అమలుతోపాటు ఇ-కామర్స్ వెబ్‌సైట్ ద్వారా తమ విక్రయాలు మరింత పెరుగుతాయన్నారు. దేశంలోని అతిపెద్ద ఉత్పత్తిదారులతో టైఅప్ చేసుకున్నామని మరికొన్ని సంస్థలతో తమ ప్రమాణాలకు అనుగుణంగా ఉత్పత్తిచేసి ఇచ్చేవిధంగా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు.